www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 15 మార్చి 2023
5
చిత్తూరు



రోడ్డు ప్రమాదాన్ని పరిశీలించిన డీఎస్పీ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: సోమవారం ఉదయం బెంగుళూరు - తిరుపతి జాతీయ రహదారిపై కారును లారీ వెనుక నుండీ ఢీకొని ప్రమాదం జరిగిన సంఘటనా స్థలాన్ని చిత్తూరు డిఎస్‌పి శ్రీనివాస మూర్తి పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. ముమ్ముందు ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని రోడ్డు ప్రమాదంపై కేసు నమోదు చేసి వెంటనే దర్యాప్తు చేయాలని పూతలపట్టు ఎస్ఐ హరిప్రసాద్‌ను ఆదేశాలు జారీ చేశారు.



ప్రమాదస్థలాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ

స్ట్రాంగ్‌రూముల్లో భద్రత నడుమ

బ్యాలెట్ బాక్సుల్లో 'ఫలితాలు' భద్రం

- కౌంటింగ్ ఏర్పాట్లు పూర్తి
- ఉపాధ్యాయ ఫలితం 16 సాయంత్రానికి
- పట్టభద్రుల ఫలితం రెండు మూడు రోజుల్లో..

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్

తూర్పు రాయలసీమ నియోజకవర్గ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థుల భవిష్యత్‌ను తేల్చే ఓట్లు చిత్తూరు - తిరుపతి జాతీయ రహదారిపై ఉన్న ఎస్వీ సెట్ ఇంజనీరింగ్, లా కళాశాలల్లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లకు చేరుకున్నాయి. బ్యాలెట్ బాక్సులను జిల్లా రిటర్నింగ్ అధికారి హరినారాయణ, ఎన్నికల ప్రత్యేక అధికారి భాస్కర్, సహాయ ఎన్నికల అధికారి వెంకటేశ్వర్లు సమక్షంలో బ్యాలెట్ బాక్సులకు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించారు. రాజకీయ పార్టీల నేతలు, పట్టభద్రులు, ఉపాధ్యాయుల స్థానాలకు పోటీ చేసిన అభ్యర్థుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌లకు సీల్ వేశారు. జిల్లా అధికారుల పర్యవేక్షణలో బ్యాలెట్ బాక్సులను భద్రపర్చారు. బుధవారం సాయంత్రానికి కౌంటింగ్ సిబ్బంది కౌంటింగ్ కేంద్రానికి చేరుకోనున్నారు.

ఎస్వీ సెట్ ఇంజనీరింగ్ కళాశాల్లో రాజకీయ పార్టీల నేతలు, అభ్యర్థులతో ఉపాధ్యాయ, పట్టభద్రుల కౌంటింగ్‌పై ఎన్నికల ప్రత్యేక అధికారి కాటమనేని భాస్కర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి హరినారాయణ్ సమావేశం నిర్వహించి కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. పోలింగ్ సందర్భంగా వచ్చిన సమస్యలపై చర్చించారు.



స్ట్రాంగ్ రూమ్‌కు చేరిన బ్యాలెట్ బాక్సులు

కౌంటింగ్ ఏర్పాట్లు పూర్తి

ఎస్వీ సెట్ ఇంజనీరింగ్ కళాశాల్లో ఎంఎల్‌సి ఎన్నికల ఓట్ల లెక్కింపు కోసం ఏర్పాట్లు పూర్తి చేశారు. 16వ తేది గురువారం ఉదయం 8 గంటల నుండీ కౌంటింగ్ ప్రారంభం కానుంది. కౌంటింగ్ ఏజెంట్లు ఉదయం ఏడు గంటలకు కౌంటింగ్ కేంద్రం వద్దకు చేరుకోవాల్సి ఉంటుంది. కౌంటింగ్ ఏజెంట్లకు ఫోటో గుర్తింపు కార్డులు జారీ చేయనున్నారు. గుర్తింపు కార్డులున్న వారిని మాత్రమే కౌంటింగ్ హాల్‌లోకి అనుమతిస్తారు. పట్టభద్రుల ఓట్ల లెక్కింపు 40 టేబుల్స్, ఉపాధ్యాయ ఓట్ల లెక్కింపు 8 టేబుల్స్ ఏర్పాటు చేశారు. పట్టభద్రుల స్థానాల్లో పోటి చేసిన అభ్యర్థుల నుండీ కౌంటింగ్ ఏజెంట్లు 40 మందికి అవకాశం ఇచ్చారు. 16 రౌండ్లు కౌంటింగ్ నిర్వహించనున్నారు. 8 గంటలకోసారి ఏజెంటు షిఫ్టు వారిగా మార్చుకునే అవకాశముంది. ఉపాధ్యాయ కౌంటింగ్ 8 రౌండ్లు గురువారం సాయంత్రానికి పూర్తి అయ్యే అవకాశమున్నట్లు అంచనా వేస్తున్నారు. పట్టభద్రుల కౌంటింగ్‌కు రెండు నుంచి మూడు రోజుల సమయం పట్టే అవకాశమున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.



కౌటింగ్‌పై రాజకీయ పార్టీ నేతల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు

కౌంటింగ్ కేంద్రానికి చేరిన బ్యాలెట్ బాక్సులు



బ్యాలెట్ బాక్సులు భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్‌లకు సీల్ వేస్తున్న జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాలకు చెందిన పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల అనంతరం బ్యాలెట్ బాక్సులు పూర్తిస్థాయిలో కౌంటింగ్ కేంద్రమైన ఎస్‌విసెట్‌కు చేరుకున్నాయి. మంగళవారం ఎస్‌వి.సెట్ (ఆర్విఎస్ కళాశాల) కళాశాలకు ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాలకు చెందిన పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గ పోలింగ్ అనంతరం కౌంటింగ్ కేంద్రమైన ఆర్‌విఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో పట్టభద్రుల ఓట్ల లెక్కింపు, ఆర్‌విఎస్ లా కాలేజీలో ఉపాధ్యాయుల ఓట్ల లెక్కింపుకు సంబంధించిన బ్యాలెట్ బాక్స్‌లను ప్రత్యేక కౌంటర్లలకు సంబంధింత రెవెన్యూ డివిజన్ ఆర్‌డిఓలు, తహశీల్దార్‌లు బందోబస్తు నడుమ తీసుకొనివచ్చారు. పిఓ డైరీ, పోలింగ్ మెటీరియల్‌ను పరిశీలించిన అనంతరం స్ట్రాంగ్ రూములకు తరలించారు. అనంతరం స్క్రూటిని ప్రక్రియను ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు ఉపాధ్యాయుల నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు కోన శశిధర్, పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు ఎస్‌హెచ్ భాస్కర్ కాటమనేని సమక్షంలో రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ యం.హరి నారాయణన్ పోటీచేసిన అభ్యర్థుల సమక్షంలో స్క్రూటినీ నిర్వహించి స్ట్రాంగ్ రూములను సీల్ చేయడం జరిగింది. అనంతరం ఎన్నికల పరిశీలకులు ఉపాధ్యాయుల, పట్టభద్రుల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించి ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంలోని ఏర్పాట్లను పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. ఈ స్కూటీని ప్రక్రియలో జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ఎఆర్ఓ, చిత్తూరు, తిరుపతి డిఆర్‌ఓలు ఎన్.రాజశేఖర్, శ్రీనివాసమూర్తి, జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి, ఆర్‌డిఓలు, తహశీల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

స్క్రూట్నీ అనంతరం పట్టభద్రుల స్థానానికి 70.66, ఉపాధ్యాయుల స్థానానికి 89.34 శాతం

ఈనెల 13న ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు పట్టభద్రులు, ఉపాధ్యాయుల నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల్లో భాగంగా పోలైన ఓట్ల తుది వివరాలను రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ యం.హరినారాయణన్ మంగళవారం సాయంత్రం ప్రకటించారు. ఆయా జిల్లాల అధికారుల నుంచి అందిన తుది పోలింగ్ వివరాలను కౌంటింగ్ కేంద్రమైన చిత్తూరు సమీప ఎస్‌వి.సెట్ (ఆర్‌విఎస్) కళాశాలలో స్క్రూటినీ ప్రక్రియ ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు ఉపాధ్యాయుల నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు కోన శశిధర్, పట్టభద్రుల ఎన్నికల పరిశీలకులు ఎస్‌హెచ్. భాస్కర్ కాటమనేని సమక్షంలో నిర్వహించారు.

తుది పోలింగ్ వివరాలు

చిత్తూరు జిల్లాల ఉపాధ్యాయుల స్థానానికి 16,825 మంది పురుషులు, 10,869 మంది స్త్రీలు మొత్తం 27,694 మంది ఓటర్లకు గానూ 15,107 మంది పురుషులు, 9,634 మంది స్త్రీలు మొత్తం 24,741 (89.34%) ఓట్లు పోలైనవని నిర్ధారించడం జరిగిందని తెలిపారు.

జిల్లాల వారీగా వివరాలు

అన్నమయ్య జిల్లా : 1,180 మంది పురుషులు, 752 మంది స్త్రీలు మొత్తం 1,932 మంది ఓటర్లకు గానూ 1,014 మంది పురుషులు, 714 మంది స్త్రీలు మొత్తం 1,728 ఓట్లు (89.44%)

బాపట్ల జిల్లా : 1,094 మంది పురుషులు, 695 మంది స్త్రీలు మొత్తం 1,789 మంది ఓటర్లకు గానూ 1,037 మంది పురుషులు, 649 మంది స్త్రీలు మొత్తం 1,686 ఓట్లు (94.24%)

చిత్తూరు జిల్లా : 2,341 మంది పురుషులు, 1,546 మంది స్త్రీలు మొత్తం 3,887 మంది ఓటర్లకు గానూ 2,108 మంది పురుషులు, 1,340 మంది స్త్రీలు మొత్తం 3,448 ఓట్లు (88.71%)

నెల్లూరు జిల్లా : 4,915 మంది పురుషులు, 3,250 మంది స్త్రీలు మొత్తం 8,165 మంది ఓటర్లకు గానూ 4,343 మంది పురుషులు, 2,934 మంది స్త్రీలు మొత్తం 7,277 ఓట్లు (89.12%)

ప్రకాశం జిల్లా : 3,691 మంది పురుషులు, 2,098 మంది స్త్రీలు మొత్తం 5,789 మంది ఓటర్లకు గానూ 3,428 మంది పురుషులు, 1,894 మంది స్త్రీలు మొత్తం 5,322 ఓట్లు (91.93%)

తిరుపతి జిల్లా : 3,604 మంది పురుషులు, 2,528 మంది స్త్రీలు మొత్తం 6,132 మంది ఓటర్లకు గానూ 3,177 మంది పురుషులు, 2,103 మంది స్త్రీలు మొత్తం 5,280 ఓట్లు (86.11%)

పట్టభద్రుల స్థానానికి 2,45,093 మంది పురుషులు, 1,34,686 మంది స్త్రీలు, ఇతరులు 31, మొత్తం 3,79,810 మంది ఓటర్లకు గానూ 1,76,871 మంది పురుషులు, 91,514 మంది స్త్రీలు, ఇతరులు 02, మొత్తం 2,68,387 (70.66 %) ఓట్లు పోల్ అయిన్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి హరినారాయణన్ తెలిపారు.

స్క్రూటినీ అనంతరం ఉపాధ్యాయుల ఓట్లు

అన్నమయ్య జిల్లా : 15,490 మంది పురుషులు, 8,345 మంది స్త్రీలు, ఇతరులు 03, మొత్తం 23,838 మంది ఓటర్లకు గానూ 11,145 మంది పురుషులు, 5,705 మంది స్త్రీలు, మొత్తం 16,850 (70.69%)

బాపట్ల జిల్లా :17,626 మంది పురుషులు, 8,763 మంది స్త్రీలు, ఇతరులు 01, మొత్తం 26,390 మంది ఓటర్లకు గానూ 13,175 మంది పురుషులు, 6,480 మంది స్త్రీలు, మొత్తం 19,655 (74.48%)

చిత్తూరు జిల్లా : 35,189 మంది పురుషులు, 18,960 మంది స్త్రీలు, ఇతరులు 03, మొత్తం 54,152 మంది ఓటర్లకు గానూ 28,319 మంది పురుషులు, 14,841 మంది స్త్రీలు, ఇతరులు 1, మొత్తం 43,161 ఓట్లు (79.70%)

ప్రకాశం జిల్లా : 55,703 మంది పురుషులు, 26,517 మంది స్త్రీలు, ఇతరులు 05, మొత్తం 82,225 మంది ఓటర్లకు గానూ 41,175 మంది పురుషులు, 18,660 మంది స్త్రీలు, మొత్తం 59,835 ఓట్లు (72.77%)

నెల్లూరు జిల్లా : 68,423 మంది పురుషులు, 39,205 మంది స్త్రీలు, ఇతరులు 07, మొత్తం 1,07,635 మంది ఓటర్లకు గానూ 45,071 మంది పురుషులు, 23,488 మంది స్త్రీలు, మొత్తం 68,559 ఓట్లు (63.70%)

తిరుపతి జిల్లా : 52,662 మంది పురుషులు, 32,896 మంది స్త్రీలు, ఇతరులు 12, మొత్తం 85,570 మంది ఓటర్లకు గానూ 37,986 మంది పురుషులు, 22,340 మంది స్త్రీలు, ఇతరులు 01, మొత్తం 60,327 ఓట్లు (70.50%) పోలైయ్యాయి.

తిరుపతి నగర పరిధిలోని 229, 233 పోలింగ్ కేంద్రాల్లో పట్టభద్రుల రీపోలింగ్ బుధవారం నిర్వహించనున్నారు.

తిరుపతిలోని అన్ని బూత్‌ల్లో రీపోలింగ్ జరపాలి

టిడిపి నాయకుల డిమాండ్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:

తిరుపతి నగరంలోని అన్ని బూత్‌లలో రీ పోలింగ్ జరిపించాలని, కేవలం రెండు బూత్‌లకు రిపోలింగ్ పరిమితం చేయడం దారుణమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, నాయకులు ఎన్నికల కమీషన్‌ను డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక టిడిపి జిల్లా పార్టీ కార్యాయలంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. తిరుపతి పుణ్యక్షేత్రం సోమవారం ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా రక్తక్షేత్రంగా మారిపోయిందని విమర్శించారు. తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో అధికార పార్టీ నాయకులకు దాసోహమైన పోలీసు యంత్రాంగంపై చర్యలు తీసుకోవాలని కోరారు. సాక్షాత్తు ఒక రిటైర్డ్ ఛీఫ్ సెక్రటరీనే అపహాస్యం పాలయ్యేట్టు ఈ ఎన్నికలు చేశాయని అన్నారు. ఎన్నికల నిర్వహణలో ప్రజాస్వామ్యం ఖూనీ అయ్యిందని బహిరంగంగానే ఇంత జరుగుతున్నా ఎలక్షన్ కమీషన్ కళ్లు మూసుకుందా అని ఎద్దేవా చేశారు. కనీసం పదో తరగతి కూడా పాస్ కానీ వారికి నకిలీ ఓట్లు నమోదు చేయించి వందలాది మందితో దొంగ ఓట్లు వేయడం అత్యంత దారుణమన్నారు. పోలీసుల సహకారంతో, పోలీసుల సమక్షంలోనే తెలుగుదేశం పార్టీ ఏజెంట్లు పైన దాడిచేసి రక్తగాయాలు చేస్తుంటే పోలీసులు కనీసం చూసి చూడనట్లు ఉండటం విడ్డురంగా ఉందన్నారు. తక్షణం తిరుపతిలో అన్ని పోలింగ్ బూత్‌ల్లో రీ పోలింగ్ జరిపించాలిని కోరారు. సమావేశంలో మోహన్ రాజ్, మేషాక్, వెంకటేష్ యాదవ్, సునీల్ చౌదరి, ధరణి, జైపాల్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

రాష్ట్రాలు దాటించిన ఫేస్‌బుక్ ప్రేమ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన ఓ యువతి బెంగుళూరు చెందిన యువకుడికి ఫేస్‌బుక్ ప్రేమాయణం నడిచింది. ప్రియుడ్ని కలిసేందుకు ఇంట్లో తల్లిదండ్రలకు చెప్పకుండా యువతి బెంగుళూరుకు జార్ఖండ్ నుండీ రైలు ఎక్కింది. చిత్తూరు రాగానే రైల్వేస్టేషన్‌లో బెంగుళూరు అనుకొని దిగిపోయిన యువతి ఆటు ఇటు తచ్చాడుతుంటే రైల్వేపోలీసులు పట్టుకొని ఆరా తీశారు. ఫెస్‌బుక్ ప్రేమాయాణాన్ని రైల్వే పోలీసులకు చెప్పడంతో చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో వన్‌స్టాఫ్ సెంటర్‌కు సమాచారం అందించి మహిళా పోలీసుల ద్వారా వన్‌స్టాప్ సెంటర్‌కు తీసుకెళ్లారు. అనంతరం యువతికి ఫెస్‌బుక్ ప్రేమల వల్ల కలిగే అనర్ధాలను మహిళా పోలీసులు కౌలింగ్ ఇచ్చారు. కన్నీరు పెట్టుకున్న యువతితో బెంగుళూరులోని ప్రియుడితో మాట్లాడించారు. చివరకు తల్లిదండ్రులతో వెళ్ళేందుకు యువతి అంగీకరించడంతో వారిని చిత్తూరు రప్పించి అప్పగించారు.



యువతిని తల్లిదండ్రులకు అప్పగిస్తున్న పోలీసులు

తిరుమలలో ఫేస్ రికగ్నిషన్ సక్సెస్ : ఈవో


ప్రజాశక్తి - తిరుమల: శ్రీవారి దర్శనానికి విచ్చేసే భక్తులు ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీతో 5 నుండి 10 నిమిషాల వ్యవధిలో గదులు పొందుతున్నట్లు టీటీడీ ఈవో ధర్మారెడ్డి తెలిపారు. తిరుమల అన్నమయ్య భవనంలో మంగళవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ తిరుమలలో ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీ వల్ల గదుల రొటేషన్ పూర్తిగా తగ్గిందన్నారు . దళారీ వ్యవస్థను నిర్మూలించేందుకు ఈ టెక్నాలజీ చక్కగా ఉపయోగపడుతుందన్నారు. సామాన్య భక్తులు ఎవరైతే గదుల కొరకు పేర్లు రిజిస్ట్రేషన్ సమయంలో ఫేస్ రికగ్నిషన్ చేసుకుంటున్నారో, వారే ఉపవిచారణ కార్యాలయాల్లో గదులు పొంది, ఖాళీ చేసే సమయంలో నేరుగా వెళ్లి ఖాళీ చేస్తేనే కాషన్ డిపాజిట్ రిఫండ్ చేయడం జరుగుతుందన్నారు. ఒకసారి తమ ఆధార్ కార్డుతో గదులు పొందిన భక్తులు మళ్లీ 30 రోజుల తర్వాతే గదులు పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. మార్చి 1వ తేదీ నుండి 12వ తేదీ వరకు గదుల కేటాయింపు ద్వారా అత్యధికంగా రూ.2.95 కోట్ల రాబడి వచ్చిందని తెలిపారు. అడ్వాన్స్ బుకింగ్, కరెంటు బుకింగ్ లో కూడా ఇదే విధానాన్ని అనుసరిస్తున్నట్లు చెప్పారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ -2 లో భక్తులకు అందించే ఉచిత లడ్డులో ఫేస్ రికగ్నిషన్ ద్వారా అక్రమాలను అరికట్టినట్లు తెలిపారు. తద్వారా వ్యక్తి లేకుండా లడ్డు టోకెన్ రాదన్నారు. సిఇ నాగేశ్వరరావు, ఎస్ ఇ-2 జగదీశ్వర్ రెడ్డి, ఎస్వీబీసీ సిఈవో షణ్ముఖ కుమార్, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో రమేష్ బాబు, రిసెప్షన్ డిప్యూటీ ఈవోలు హరింద్రనాథ్, భాస్కర్, ఏఈఓ వెంకటేశ్వర్లు నాయుడు పాల్గొన్నారు.

నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

గంట ముందే పరీక్ష కేంద్రానికి..

పరీక్షలకు హాజరుకానున్న 31,576 మంది విద్యార్థులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:




బుధవారం నుంచి ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 50 సెంటర్లను ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారులు ఎంపిక చేశారు. జిల్లావ్యాప్తంగా 31,576 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద జిరాక్స్ సెంటర్లను మూసివేయడంతో పాటు 144 సెక్షన్ అమలు చేస్తున్నారు.

గంటకు ముందే పరీక్ష కేంద్రానికి

పరీక్షల ప్రారంభానికి ఒక గంట ముందే విద్యార్థులను కేంద్రంలోకి అనుమతిస్తారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు నిరంతర విద్యుత్‌తో పాటు బల్లలు తప్పనిసరిగా ఏర్పాటు చేస్తున్నారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాలకు చేరుకునేందుకు ఆర్టీసీ వారు బస్సు సౌకర్యం కల్పించాలని తెలిపారు. ఆర్టీసీ వారు వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులను పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి, తిరిగి వారి ఇండ్లకు చేరుకోవడానికి బస్సు సౌకర్యం కల్పించారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు అవసరమైన మంచినీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు తప్పనిసరిగా అందుబాటులో ఉంచారు. వైద్య సిబ్బందితోపాటు అవసరమైతే విద్యార్థుల సంఖ్య ఎక్కువ ఉన్నచోట అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేస్తున్నారు. పరీక్షా కేంద్రంలోనికి సెల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు, అదేవిధంగా పరీక్ష పూర్తి అయిన తర్వాత ఆ ప్రశ్నాపత్రాలు జవాబు పత్రాలను నిర్దేశించిన ప్రాంతాలకు చేరవేసేందుకు పోస్టల్ అధికారులు సిద్ధం చేశారు. ఏవైనా ఫిర్యాదులు ఉంటే కంట్రోల్ రూమ్ 18004257635కు ఫిర్యాదు చేయవచ్చని ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారులు తెలియజేశారు. బుధవారం నుండి ఏప్రిల్ నాలుగో తేదీ వరకు జరగనున్న ఇంటర్ పరీక్షల ఏర్పాట్లను ఇంటర్ బోర్డు అధికారులు పూర్తి చేశారు.

స్పెషల్ బ్రాంచ్ అప్రమత్తంగా ఉండాలి: డిఐజి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం, ఏఆర్ విభాగాలను అనంతపురం రేంజ్ డిఐజి రవిప్రకాష్ మంగళవారం వార్షిక తనిఖీ చేశారు. స్పెషల్ బ్రాంచ్, డీసీఆర్బీ, ఫింగర్ ప్రింట్స్, క్లూస్ టీం, ఏఆర్, ఎంటి, తదితర విభాగాలకు చెందిన అన్ని రికార్డులను పనితీరును సమీక్షించారు. జిల్లా స్పెషల్ బ్రాంచి పటిష్టమైన సమాచార వ్యవస్థతో నిత్యం అప్రమత్తంగా ఉండాలి. భూకబ్జాదారులు, అరాచక శక్తుల, కిరాయి హంతకుల ముఠాల కదలికలపై నిఘా వేయాలని, పొలిటికల్ వైరివర్గాలు, పొలిటికల్ ట్రబుల్ మాంగర్స్ పట్ల దష్టి సారించాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అసాంఘిక శక్తుల, చట్టవ్యతిరేక కార్యకలాపాల సమాచార సేకరణపై దష్టి పెట్టాలని సూచించారు. రాబోవు ఎన్నికలను దష్టిలో ఉంచుకుని జిల్లాలోని సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్, రిమోట్ విలేజీలను గుర్తించాలన్నారు. ఆయా గ్రామాల్లో గొడవలు జరుగకుండా ఇప్పటి నుండే కషి చేయాలన్నారు. ఎస్సైల నుంచి డీఎస్పీల వరకు అందరూ అధికారులు ఆయా గ్రామాలను సందర్శించి ఎలాంటి సైబర్ నేరాల్లో పురోగతి సాధించాలని, ప్రజల్లో సైబర్ నేరాల పట్ల అవగాహన పెంచుకొని, మహిళా పోలీసులను సమన్వయం చేసుకుని మహిళలపై నేరాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలనానరు. డీసీఆర్బీలోని అన్ని విభాగాలకు సంబంధించిన ఫైళ్లను కంప్యూటరైజ్డ్ చేయాలని, ఏదైనా నేరం జరిగిన వెంటనే సాఫ్ట్ కాఫీలను ఆయా పోలీసు అధికారులకు పంపే వీలుంటుందని తెలిపారు.



జిల్లా పోలీస్ కార్యాలయంలో తనిఖీ చేస్తున్న డిఐజి రవిప్రకాష్

సిప్ అబాకస్ ఛాంపియన్ గా 'పిఈఎస్'



అబాకస్ ఛాంపియన్‌షిప్ అందుకుంటున్న పీఈఎస్ విద్యార్థులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: సిప్ అకాడమీ ఇండియా ఆధ్వర్యంలో అర్థమెటిక్ జీనియస్ కాంటెస్ట్ ఆల్ ఇండియా ఇంటర్ స్కూల్ కాంటెస్ట్ (సీజన్ 7)ని ఫిబ్రవరి 5వ తేదీన నిర్వహించారు. ఈ కాంపిటీషన్‌లో భారతదేశంలో మొత్తం 984 పాఠశాలలు 5.57 లక్షల మంది రౌండ్1 పార్టిసిపెంట్‌లతో పాల్గొన్నాయి. అందులో 1.7 లక్షల మంది రౌండ్ 2లో పాల్గొన్నారు. ఏపి రాష్ట్రానికి చిత్తూరు ఛాంపియన్ స్కూల్‌గా పీఈఎస్ పబ్లిక్ స్కూల్ అవార్డు పొందింది. పాల్గొనేవారి సంఖ్య, వివిధ రౌండ్లలో వారి ప్రతిభాపాటవాల ఆధారంగా ఈపోటీలో ఛాంపియన్ పాఠశాలగా పాఠశాలకు రూ.5000లు నగదు బహుమతిని పీఈఎస్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ వైవి కష్ణబాబుకి సిప్ అబాకస్ ఇంస్టిట్యూట్ చిత్తూరు సంస్థ డైరెక్టర్ శ్రీలత మురళి అందించారు. ఈసందర్భంగా పిఈఎస్ పబ్లిక్ పాఠశాల ప్రిన్సిపల్ కష్ణబాబు మాట్లాడుతూ ఛాంపియన్ స్కూల్‌గా అవార్డు రావడం చాలా ఆనందంగా ఉందని, ప్రతిఒక్కరూ చిత్తశుద్ధితో పనిచేస్తే విజయం వారి సొంతమవుతుందని, ఇంత గొప్ప విజయం సాధించడానికి వారి పూర్తిసహకారం అందించిన విద్యార్థుల తల్లిదండ్రులకు, వారికి శిక్షణను అందించిన ఉపాధ్యాయ బందానికి ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

మార్క్స్ సిద్ధాంతం సమాజానికి శ్రేయస్కరం : సిపిఎం

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

మార్క్స్ మహోపాధ్యాయ సిద్ధాంతం సమాజానికి శ్రేయస్కరమని సిపిఎం జిల్లా కార్యదర్శి వి.నాగరాజు అన్నారు. నేటితరం మార్క్సిస్టు కార్యకర్తలు ఆయన సిద్ధాంతాన్ని అవగాహన చేసుకుని పీడిత తాడిత ప్రజల విముక్తి కోసం ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. యశోదానగర్‌లోని ఎంబి భవన్‌లో 140వ మార్క్స్ వర్ధంతి సభను నిర్వహించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. వి.నాగరాజు మాట్లాడుతూ మానవజాతి కష్టాల నుంచి విముక్తి పొందేందుకు 'క్యాపిటల్'గ్రంథం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఆయన నమ్మిన సిద్ధాంతాన్ని చైనా, క్యూబా, ఉత్తరకొరియా, వియత్నాంలో అమలు చేయడం ద్వారా అక్కడి ప్రజలు అభివృద్ధి చెందుతున్నారన్నారు. వెనకబడిన చైనాలోనూ మావో ఈ సిద్ధాంతాన్ని అనుసరించి ప్రజల శ్రేయస్సుకు పాటుపడ్డారన్నారు. ప్రపంచంలోనే నంబర్ వన్ దేశంగా చైనా ఎదుగుతోందన్నారు. ఈ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందారపు మురళి, నగర కార్యదర్శి టి.సుబ్రమణ్యం, నాయకులు జీబిఎస్ మణ్యం, వేణు, మునిరాజ, విఎస్ మణ్యం పాల్గొన్నారు.

శాస్త్రవేత్తల ప్రతిభను తెలుసుకోవాలి



ప్రజాశక్తి-బంగారుపాళ్యం: శాస్త్రవేత్తల ప్రతిభను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ప్రధానోపాధ్యాయులు వేణు రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని టేకు మంద జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రఖ్యాత శాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ జన్మదినాన్ని స్టీఫెన్ హాకింగ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐన్‌స్టీన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అలాగే కృష్ణబిలాలపై పరిశోధనలు చేసిన స్టీఫెన్ హాకింగ్ వర్ధంతిని పురస్కరించుకొని హాకింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు వేణు రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఐన్‌స్టీన్ ప్రతిపాదించిన ఇ=ఎంసి2 సమీకరణ సైన్స్‌లో ఎంతో ఉపయోగకరమని తెలిపారు. సైన్స్‌లో శాస్త్రవేత్తలు సాధించిన ప్రతి ప్రయోగం మనిషికి ఎంతో ఉపయోగకరమన్నారు. ఐన్‌స్టీన్ జన్మదినానికి సూచనగా" పై"(3.14)ఆకారంలో కూర్చొని విద్యార్థులు ఐన్‌స్టీన్ పట్ల తమ అభిమానాన్ని చాటుకున్నారు. విద్యార్థులకు సైన్స్ ఉపాధ్యాయులు షంషీర్ ఖాన్, విజయ్, కుమారి శాస్త్రవేత్తలు సాధించిన ప్రయోగాలు వాటి ఫలితాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవిచంద్రారెడ్డి, వెంకటస్వామి, జయప్రకాష్, విజయకుమారి, సుబ్బలక్ష్మి, సరోజమ్మ, దేవకి, దేవేంద్ర, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో పోటీతత్వం పెరగాలి



ప్రజాశక్తి-కార్వేటినగరం: విద్యార్థులకు విద్యాభ్యాసంలో పోటీతత్వం పెరిగేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారి ఎం. విజయకుమార్ అన్నారు. మంగళవారం డైట్ ఆవరణంలోని ఆదర్శ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన నిర్మాణాత్మక మూల్యాంకనం-4 పరీక్షలను ఆకస్మికంగా ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేడు ప్రభుత్వం నిర్వహిస్తున్న పార్మెటీవ్ పరీక్షల్లో విద్యార్థులు వారి సామర్థ్యాలను నిరూపించుకోవాలని సూచించారు. క్రమశిక్షణ, పట్టుదలతో విద్య నభ్యసించే విద్యార్థులు రానున్న పోటీ పరీక్షల్లో సత్తాచాటుకో గలరని గుర్తు చేశారు. అలాగే విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో మోడల్ పాఠశాల హెచ్‌ఎం గాజుల నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత క్యాలెండర్ ఆవిష్కరణ



ప్రజాశక్తి-బంగారుపాళ్యం: మండలంలోని తూంపాయన పల్లి గ్రామంలో త్రైత సిద్ధాంత క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం మండల అధ్యక్షులు బాలాజీ ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. అనంతరం వక్తలు మాట్లాడుతూ శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన ఈ జ్ఞాన తెలుగు కాలసూచికలో ఎన్నో భగవద్గీత వచనాలను జోడించి ప్రతి ఒక్కరికీ అర్థం అయ్యేలా సరళమైన భాషలో రూపొందించడం జరిగిందన్నారు. తెలుగు పండుగల, తెలుగు నెలల విశిష్టతలను, త్రైత సిద్ధాంత భగవద్గీత శ్లోకముల సారం, ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు ఉన్న భగవద్గీత సారాంశం ఇందులో పొందుపరిచి స్వామివారు రచించడం జరిగిందని తెలిపారు. కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులకు సన్మానం



ప్రజాశక్తి-వెదురుకుప్పం: రాష్ట్రస్థాయి ఇన్‌స్పైర్ సైన్స్ ఎగ్జిబిషన్‌కు ఎన్నికైన మండలంలోని స్థానిక ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థులు టి.డింపుల్, పేట తరుణ్ చక్రవర్తిలను మంగళవారం ప్రధానోపాధ్యాయులు పి.వెంకటరమణారెడ్డి మెమెంటోలతో సత్కరించి అభినందించారు. గైడ్ టీచర్లు గోను శ్యామల, పి.జ్యోత్స్నల నేతృత్వంలో వీరి సైన్సు ప్రాజెక్టులు రాష్ట్రస్థాయికి ఒకే పాఠశాలలోని ఇద్దరు విద్యార్థులు ఎన్నికైనందున పిల్లల్లోని ప్రతిభను పెంపొందించడానికి ఎల్లవేళలా కృషి చేస్తామన్నారు. ఈ ఇన్‌స్పైర్ అవార్డు మాలో బాధ్యతలను పెంపొందిస్తుందన్నారు. సైన్స్‌పై పిల్లలకు ఉన్న ఆసక్తి నిరూపమానమని వారు తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు పుత్తూరు మురళీరెడ్డి, కమల నాభాన్, గంజాం బ్రమరాంబ, విజయలక్ష్మి, భద్రావతి, మునిరత్నం, ఉమామహేశ్వర్ శంకర్, డాక్టర్ బండి ప్రభాకర్ రెడ్డి తదితరులు పిల్లలకు అభినందనలు తెలిపారు.

జనావాసాల్లోకి జింక



ప్రజాశక్తి-వి.కోట: జింక దారి తప్పి స్థానిక బాలుర ఉన్నత పాఠశాల మైదానంలోకి వచ్చి స్థానికుల కంటపడింది. మంగళవారం పట్టణ సమీపంలోని చిట్టడవి నుండి జింక దాహంతో తాగునీటికోసం పట్టణంలోకి వచ్చినట్లు తెలుస్తోంది. దీంతో కుక్కలు జింకను వెంబడించాయి. కుక్కల నుండి జింక తప్పించుకునే క్రమంలో స్థానిక బాలుర ఉన్నత పాఠశాల మైదానంలోని నీటి తొట్టిలోపడింది. దీన్ని గమనించిన స్థానికులు జింకను అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న అధికారులు గాయపడిన జింకను పశువైద్యశాలకు తరలించి ప్రథమ చికిత్స చేయించారు. చికిత్స అనంతరం జింకను సమీప అడవిలో వదిలినట్లు డిఆర్ఒ వేణుగోపాలరెడ్డి తెలిపారు.

విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ



ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: గంగాధరనెల్లూరు, తూగుండ్రం పీహెచ్‌సీ పరిధిలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు స్కూల్స్‌లో విద్యార్థులకు నులిపురుగుల నివారణకు వైద్యసిబ్బందితో కలిసి డాక్టర్లు షర్మిల, దుర్గా దేవి, దివ్య, ప్రశాంత్ లు ఆల్బెండజోల్ మాత్రలను అందించారు. స్థానిక పీహెచ్‌సీ పరిధిలో 6247 మంది విద్యార్థులకు గాను 5881 మందికి, తూగుండ్రం పీహెచ్‌సీ పరిధిలో 4896 మంది విద్యార్థులకు గాను 4788 మందికి మాత్రలను మింగించారు.

బైరెడ్డిపల్లి: నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా



మంగళవారం స్థానిక డాక్టర్లు అరుణ్ కుమార్, విజయ చంద్ర, శాలిని, వైద్య సిబ్బంది కలిసి నులిపురుగుల నిర్మూలనలో భాగంగా మండలంలోని తీర్థం, స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, కమ్మనపల్లి మోడల్ స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులకు టాబ్లెట్లు అందించారు. కమ్మనపల్లి మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపల్ అనిత చేతుల మీదగా విద్యార్థులకు టాబ్లెట్లు అందజేశారు. మండలంలోని ఆరోగ్య వైద్య సిబ్బంది, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

యాదమరి: చిన్నారులు అందరూ తప్పనిసరిగా డి వార్మింగ్ మాత్ర వేసుకోవాలని స్థానిక తహశీల్దార్ చిట్టిబాబు పిలుపునిచ్చారు. జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తహశీల్దార్ విద్యార్థినీ, విద్యార్థులకు డి



వార్మింగ్ మాత్ర వేసుకోవడం వల్ల కలిగే ఉపయోగాలు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక సంవత్సరం వయసు నుండి 19 సంవత్సరాల వయసు వారందరూ తప్పనిసరిగా ఈ మాత్ర వేసుకోవాలన్నారు. చిన్నారులు మట్టిలో ఆడుకోవడం, చేతులు సరిగా శుభ్రపరుచుకోకపోవడంతో మనకు తెలియకుండానే కడుపులో ఈ నులిపురుగులు వద్ధి చెందుతాయన్నారు. వీటిని నిర్మూలించాలంటే డి వార్మింగ్ మాత్ర తప్పనిసరిగా వేసుకోవాలన్నారు. అలా ఈ మాత్ర వేసుకోకపోతే మనలోని శక్తిని ఈ నులిపురుగులు హరిస్తాయని దీంతో రక్తహీనత ఏర్పడుతుందన్నారు. అనంతరం మనం ఎలాంటి భోజనం చేసినా ఉపయోగం ఉండదన్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఈ నులిపురుగుల నివారణకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పిహెచ్‌సి డాక్టర్ సురేఖ, మండల విద్యాశాఖ అధికారి రుక్మిణి, సిహెచ్ఒ లక్ష్మీనారాయణ, ఆశా కార్యకర్త జ్యోతి, ధనలక్ష్మి, అరుణ, వినాయకమ్మ తదితరులు పాల్గొన్నారు.

సోమల: సదుం మండలంలో మంగళవారం ఆల్బెండజోల్ మాత్రలను వైద్య సిబ్బంది అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాల్లో విజయవంతంగా అందించారు. మొత్తం 5578 విద్యార్థులకు పంపిణీ చేయాల్సి ఉండగా 5114 మంది విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగిందని, మిగిలిన వారికి కూడా మాత్రలను పంపిణీ చేసి మింగించేలా చేస్తామని వైద్య సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే మండలంలో మంగళవారం మూడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, అంగన్వాడి కేంద్రాలలో ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేసి విద్యార్థులతో మధ్యాహ్నం భోజనానంతరం మింగించారు. సోమల వైద్యశాల పరిధిలో 2693, పెద్ద ఉప్పరపల్లి వైద్యశాల పరిధిలో 1572, కందూరు వైద్యశాల పరిధిలో 2024 మంది విద్యార్థులకు మాత్రలను పంపిణీ చేసినట్టు వైద్య సిబ్బంది తెలిపారు. వైద్యులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



ఇళ్ల మధ్యలో మద్యం షాపు పెట్టొద్దు



ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: ప్రభుత్వ మద్యం షాపును ఠాణా కూడలిలో పెట్టొద్దని స్థానిక మహిళలు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. మండలంలోని పెద్దకాల్వ పంచాయతీ ఎన్టీఆర్ కాలనీకి ఎదురుగా పొలాల్లో ప్రభుత్వ మద్యం దుకాణం కొన్నేళ్లుగా కొనసాగుతోంది. అయితే ఆ మద్యం దుకాణాన్ని అక్కడ నుండి తొలగించి ఇళ్ళకు మధ్యలో ఠాణా చెక్‌పోస్ట్ దగ్గర ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారని తెలిసి, స్థానిక మహిళలు ఒక్కటై అక్కడ మద్యం దుకాణాన్ని ఏర్పాటు చేయొద్దని నినాదాలు చేస్తూ స్థానిక తహశీల్దార్ ఆఫీస్ ముందు నిరసన వ్యక్తం చేశారు.

శ్మశానానికి స్థల పరిశీలన



ప్రజాశక్తి-శాంతిపురం: మండల పరిధిలోని మొరసనపల్లి గ్రామపంచాయతీలో శ్మశాన వాటిక లేదని సర్పంచ్ జె.జగదీష్, ఎంపిటిసి ఆర్ముగంలు రెవెన్యూ అధికారుల దష్టికి తీసుకెళ్ళగా తహశీల్దార్ డి లోకేశ్వరరావు, మండల సర్వేయర్ సద్దాం హుస్సేన్, వీఆర్వో తాజ్ రెడ్డి తదితరులు ఆ పంచాయతీలో శ్మశాన వాటికకు స్థలాలను పరిశీలించారు.

అభినవ భీష్మాచార్యులు.. సముద్రాల..!



ప్రజాశక్తి - క్యాంపస్ : అమరభాష అభివద్ధికి, ఆశ్రమాల సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన అభినవ భీష్మాచార్యులు మహామహోపాధ్యాయ డాక్టర్ సము ద్రాల లక్ష్మణయ్య అని పలువురు పీఠాధిపతులు, సాహితీ, కళారంగ ప్రముఖులు కొని యాడారు. సముద్రాల లక్ష్మణయ్య గారు సోమవారం రాత్రి శివైక్యం చెందిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో మంగళ వారం ఉదయం యశోద నగర్‌లోని స్వగ హంలో సముద్రాల భౌతిక కాయానికి ప్రముఖులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి, శుకబ్రహ్మాశ్రమాధిపతి విద్యాస్వరూపా నందస్వామి, శ్రీలలితా పీఠం పీఠాధిపతి స్వస్వరూపానంద స్వామి, పంచసహ స్రావధాని మేడసాని మోహన్, మాజీ వీసీ మురళి తదితరులు మాట్లాడుతూ మలయాళస్వాములవారి దగ్గర ప్రత్యక్ష శిష్యరికాన్ని పొందిన సముద్రాల అదే స్ఫూర్తితో సాహితీసేవ చేశారన్నారు. తితిదేలో అధ్యాపకులుగా, పరిశోధ కులుగా ఆరు దశాబ్దాలు పనిచేసే భాగ్యాన్ని శ్రీవారు సముద్రాల వారికి కల్పించారని గుర్తు చేశారు. ప్రధానంగా ప్రచురణల విభాగానికి సముద్రాల అందించిన సేవలను భక్తకోటి మరువదన్నారు. దేశ వ్యాప్తంగా అనేక పీఠాలకు, ఆశ్రమాలకు సముద్రాల లక్ష్మణయ్య సేవలందించారని గుర్తుచేశారు. భారతీయ సంస్కతి, సంప్రదాయాలను వైశిష్ట్యాన్ని మరింత పదిలం చేసేలా విభిన్న గ్రంథాలను వెలువరించారన్నారు. సముద్రాల భౌతికంగా దూరమైనా ఆయన రచనలు, ఉపన్యాసాలు సజీవంగా ఉంటూ సమాజానికి సేవలందిస్తాయ న్నారు. సముద్రాల మరణవార్త తెలుసుకుని ఆయన సతీమణి అంజనమ్మ, కుమారుడు విజయానంద్, కుమార్తె అరుందతిని తితిదే మాజీ ఈఓ పి. కష్ణయ్య, నంబూరు ఆశ్రమ అధినేత కాశీ మాత, దండిస్వామి, పలువురు వీరాధిపతులు ఫోన్లో పరామర్శించి తమ సంతాపాన్ని తెలియజేశారు. సముద్రాల భౌతికకాయానికి నివాళులర్పించిన వారిలో అమరరాజ సంస్థల అధినేత గల్లా రామచంద్రనాయుడు, ఆచార్య సర్వోత్తమ రావు, భారతీయ విద్యాభవన్ సంచాలకులు సత్యనారాయణ రాజు, గంగవరపు శ్రీదేవి, నారాయణ స్వామి రెడ్డి, తితిదే సప్తగిరి మాసపత్రిక పూర్వ సంపాదకులు శైలకుమార్, ఆచార్య దక్షిణామూర్తి శర్మ, కందారపు మురళి, డాక్టర్ భూపతినాయుడు తదితరు లున్నారు.

ద్రవిడలో వర్క్‌షాప్ ప్రారంభం



ప్రజాశక్తి-కుప్పం: ద్రావిడ విశ్వవిద్యాలయం ద్రవిడియన్ కాంపుటేషనల్ లింగ్విస్టిక్స్ విభాగం ఆధ్వర్యంలో "భారతీయ భాషలలో తార్కిక ఒప్పంద వ్యవస్థ" అనే అంశంపై మూడు రోజుల కార్యశాల (వర్క్‌షాపు)ను భారతీయ భాషా సమితి, విద్యామంత్రిత్వ శాఖ, భారతప్రభుత్వం వారి సౌజన్యంతో మంగళవారం ల్వింగిస్టిక్స్ విభాగం సెమినారు హాలులో ప్రారంభించారు. ఈ కార్యశాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వర్శిటీ వైస్-ఛాన్సలర్ ఆచార్య తుమ్మల రామకష్ణ, వర్శిటీ కులసచివులు డా.ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మిగిలిన అన్ని విశ్వవిద్యాలయాల కన్నా ద్రావిడ విశ్వవిద్యాలయానికి ఒక ప్రత్యేకత ఉందన్నారు. భాష వేరు సాహిత్యం వేరని, రెండు ఒక్కటే అనుకుంటే పొరపాటు అవుతుందన్నారు. శ్రద్ధతో విషయాలను గ్రహించి మీ భవిష్యత్తుకు ఉపయోగపడేలా చేసుకోవాలని సూచించారు. కీలకోపన్యాసకులు ఆచార్య శ్కైలేంద్ర కుమార్ సింగ్, నార్త్ ఈస్ట్రన్ హిల్ విశ్వవిద్యాలయం, షిల్లాంగ్ వారు మాట్లాడారు. శాఖాధ్యక్షులు ఆచార్య గణేషన్, కార్యశాల కో-ఆర్డినేటర్ మరియు ఇన్‌చార్జ్ పీఠాధిపతి ఆచార్య ఎం.సి.కేశవమూర్తి , కార్యశాల కోఆర్డినేటర్ డా.ప్రసాద్ నాయక్, కాంపుటేషనల్ లింగ్విస్టిక్స్ శాఖాధ్యక్షులు ఆచార్య గణేషన్ అంబేద్కర్ , కోఆర్డినేటర్స్ ఆచార్య ఎం.సి.కేశవమూర్తి, డా.ప్రసాద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మానవ హక్కుల రాష్ట్ర చైర్మన్‌గా ఆంజప్ప



ప్రజాశక్తి-పెద్దపంజాణి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ హక్కుల అధ్యక్షులుగా ఆంజప్ప ఎన్నికైనట్టు మంగళవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం ఢిల్లీలో జరిగిన హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మానవ హక్కుల చైర్మన్‌గా పైడి అంకయ్య నియమించినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాల మానవ హక్కుల పరిరక్షణకు, సమస్యల పరిష్కారానికి కషి చేస్తానని తెలిపారు. పెద్దపంజాణి మండలం నిడిగుంట గ్రామానికి ఆంజప్ప మానవ హక్కుల రాష్ట్ర చైర్మన్‌గా ఎన్నిక కావడంతో మండలంలోని పలు ప్రజాసంఘాలు, ప్రజా ప్రతినిధులు ఆయనకు అభినందనలు తెలిపారు.

ఆర్థిక సహాయం అందజేత



ప్రజాశక్తి-సోమల: మండలంలోని పగడాలవారిపల్లెలో సోమవారం అనారోగ్యంతో మతి చెందిన నవీన్ కుమార్ కుటుంబానికి వైఎస్సార్ బీమా కింద రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని స్థానిక సర్పంచ్ భాషా మసూద్, ఎంపీపీ ఈశ్వరయ్య మతుడి కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జయశంకర్, మెకానిక్ భాష, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి-రేణిగుంట: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కరకంబాడి ప్రభుత్వ పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులను మంగళవారం ఘనంగా సన్మానించారు. తారకరామానగర్ పంచాయతీ వైసీపీ నాయకుడు మన్యం శ్రీనివాసులురెడ్డి, వెంకటరమణ, భాష, హేమంత్, శివ, అజయ్ శర్మ యువరాజు, శశి, శివ తదితరులు పాల్గొన్నారు.


ఈ నెల 31లోపు పన్నులు చెల్లించాలి



ప్రజాశక్తి-నగరి: ఈ నెల 31వ తేదీలోపు మున్సిపల్, నీటి పన్నులు చెల్లిం చాలని మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధి పనులు చేపట్టడానికి, పరిపాలనా విభాగం సక్రమంగానిర్వర్తించడానికి మున్సిపల్ పన్నులు ప్రధానమన్నారు. పన్ను బకాయిలున్న వారికి ఈ నెల 31 వరకు గడువుంటుందని అందరూ ఆ తేదీ లోపు పన్ను చెల్లించా లన్నారు. గడువులోపు చెల్లించకుంటే మున్సిపల్ నిబంధనల మేరకు చట్టపరమైన చర్యలు చేపట్టవలసి ఉంటుందన్నారు.

ఇంటర్ పరీక్షల ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలో బుధవారం నుండి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు చవటగుంటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు సిఎస్ జీవనసింహ, డిఒ రవికుమార్ మంగళవారం మీడి యాకు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మొ దటి సంవత్సరం 250 మంది, రెండవ సంవత్సరం 222 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని తెలిపారు. పచ్చికాపల్లం జడ్పీహెచ్‌ఎస్‌లో ప్లస్ టు విద్యార్థులు, ప్రైవేట్ కాలేజీ విద్యార్థులు ఈ సెంటర్లో ఎగ్జామ్ రాయనున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థికి డెస్కులు, మంచినీటి సౌకర్యం కల్పించినట్లు చెప్పారు. సిసి కెమెరాల నిఘాలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.



బంగారుపాళ్యం: ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్టు పరీక్షల చీఫ్ అధికారి మురళీకష్ణ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని పివిఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవ త్సరం, రెండవ సంవత్సరం పబ్లిక్ పరీక్షా కేంద్రంలో నిర్వహి స్తున్నట్టు తెలిపారు. మొదటి సంవత్సరం 292, రెండవ సంవత్సరం 282 మంది, మొత్తం 574 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలకు నమోదు చేసుకున్నారని తెలిపారు. ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని, పరీక్షా సమయం కంటే 30 నిమిషాలు ముందుగా పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షకు అనుమతించకూడదని ఉన్నతాధికారుల ఆదేశమన్నారు. విద్యార్థినీ విద్యార్థులు సమయపాలన పాటించి పరీక్ష సమయం కంటే ముందు హాజరు కావాలన్నారు. పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలతో పరీక్ష నిర్వహించనున్నట్టు తెలిపారు.


కార్వేటినగరం: ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించడానికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్టు ఆర్కేఎస్సార్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బాలసుబ్ర మణ్యం రాజు అన్నారు. మంగళవారం ఆర్కేఎస్సార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సిద్ధం చేస్తున్న పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించడానికి ఇంటర్మీడియట్ బోర్డు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాయని, అందులో భాగంగా పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఎక్కడా కాపీయింగ్ జరగ కుండా చూడాలని ఆదేశాలందాయని తెలిపారు. పరీక్షలు రాసే విద్యార్థుల సౌకర్యార్థం తాగునీరు, విద్యుత్ దీపాలు, మరుగు దొడ్లు తదితర మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

సోమల: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం నుండి ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సర విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు నిర్వహిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపల్ గంగాధర్ నాయుడు మంగళవారం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొదటి సంవత్సరం 169 మంది, ద్వితీయ సంవత్సరం 214 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్టు తెలిపారు. విద్యార్థులకు తాగునీరు, డెస్కులు, వైద్య సౌకర్యం తదితర అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు తెలిపారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: గుండెపోటుతో వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.. మండలంలోని రాఘవ రాజపురం గ్రామానికి చెందిన చిన్నప్ప కుమారుడు శోభన్ బాబు (39) హఠాత్తుగా గుండెపోటు రావడంతో చికిత్స నిమిత్తం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లారు. అప్పటికే శోభన్ బాబు మతి చెందినట్లు వైద్యులు తెలియజేశారు. ఇతనికి భార్య జ్యోతి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భర్త మరణవార్త విన్న భార్య కుప్పకూలిపోయింది. దీంతో ఆమెను బంధువులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ పోషణకు ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

కొనసాగుతున్న గజ దాడులు



ప్రజాశక్తి-సోమల: మండలంలోని అటవీ ప్రాంత సరిహద్దుల్లోని వ్యవసాయ పంట పొలాల పై గజ దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. అన్నెమ్మ గారి పల్లె పంచాయతీలో పలువురు రైతులకు చెందిన మామిడి కొబ్బరి చెరకు పంటలపై నాలుగు ఏనుగుల గుంపు దాడి చేసి కొమ్మలు విరిచి వేయడం పంట పొలాలను తొక్కివేయడం చేశాయి. గంగాధరం అనే రైతుకు చెందిన 11 కొబ్బరి చెట్లు, 10మామిడి చెట్లు, నాగరాజా కు చెందిన చెరకు తోటలో తిరుగాడి పూర్తిగా పంట తొక్కి వేశాయని, సమీపంలోని రైతుల వరి పైరు పై నడుచుకుంటూ వెళ్ళాయని ఆర్థికంగా నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు. అటవీ శాఖ వారు ఏనుగుల వారి నుండి రైతులను పంటలను కాపాడాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

పంచాయతీ కార్యదర్శి మృతికి నివాళులు



ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండలంలోని పెద్దారికుంట గ్రామ పంచాయతీలో గ్రామ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న రవీంద్ర అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎంపీపీ రెడ్డప్ప, మండల కన్వీనర్ బాగా రెడ్డి, ప్రజా ప్రతినిధులు ఆయన స్వస్థలం సోమల మండలం ఆవులపల్లి గ్రామానికి వెళ్లి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ప్రభుత్వం తక్షణసాయంగా రూ.25 వేలను మంజూరు చేసిందని, ఆ మొత్తాన్ని వారి కుటుంబానికి అందించినట్లు ఎంపీపీ రెడ్డప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దారి కుంట సర్పంచ్ భాస్కర్, గ్రామ కార్యదర్శి శ్రీనివాసులు, పవన్ కుమార్, మాజీ ఎంపీటీసీ కష్ణారెడ్డి తదితరులు నివాళులర్పించారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



ప్రజాశక్తి-శాంతిపురం: మండల పరిధిలోని రేగడిదిన్నెపల్లి, చౌడంపల్లి, గ్రామాలకు చెందిన కె రామనాథరెడ్డి, వై జనార్ధన్ లకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సాయం చెక్కుల ద్వారా అందింది. ఈ చెక్కులను మంగళవారం మండల సచివాలయ కార్యాలయంలో వైసీపీ మండల అధ్యక్షులు బుల్లెట్ దండపాణి, జడ్పిటిసి శ్రీనివాసులు, ఎంపీపీ వసుంధర కోదండ రెడ్డి చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. వివిధ రకాల జబ్బులతో బాధపడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధికి అభ్యర్థనలు పెట్టుకున్న రామనాథరెడ్డికి రూ.1.20 లక్షలు, వై జనార్ధన్ కు రూ.75 వేల సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నేతలు జంగం జనార్ధన్ రెడ్డి, సర్పంచ్ గోపాల్, చలపతి, రఘురాం రెడ్డి, మంజునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.